Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com 20 సోమవారం జనవరి 2025 సంపుటి :2 సంచిక: 117 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-

## బెంజ్ కారు ఉంటే.. అంబాసిడర్ కారు ఎందుకు ఇచ్చినట్లు?

**నిజామాబాద్: జనవరి 19 తెలంగాణవీణ**


పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నామని, అయితే ఏర్పాటు ప్రకటించిన విధానంపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. పసుపు బోర్డు ప్రారంభోత్సవాన్ని బీజేపీ కార్యక్రమంలా చేశారని మండిపడ్డారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆహ్వానించకుండా, ప్రొటోకాల్ పాటించకుండా కేవలం బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ కూర్చొని ప్రారంభించుకున్నారని విమర్శించారు.

2



## 'భారత రాజ్యంతో పోరాటం'..

### రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేసు నమోదు



**న్యూఢిల్లీ: జనవరి 19 తెలంగాణవీణ**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై మరో కేసు నమోదైంది. 'భారత రాజ్యంతో పోరాటం' అని ఆయన వ్యాఖ్యానించడంపై అస్సాం రాజధాని గౌహతికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దేశంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రాహుల్ గాంధీ రేకిస్తున్నారని ఆరోపించాడు. ఈ నేపథ్యంలో పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది. జనవరి 15న ఢిల్లీలోని కోట్లా రోడ్డులో కాంగ్రెస్ పార్టీ కొత్త ప్రధాన కార్యాలయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. 'బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రతి సంస్థను స్వాధీనం చేసుకున్నాయి. మేం ఇప్పుడు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తోపాటు భారత రాజ్యంతో పోరాడుతున్నాం' అని అన్నారు.కాగా, రాహుల్ గాంధీ అన్న ఈ వ్యాఖ్యలపై పెద్ద దుమారం చెలరేగింది. అస్సాం రాజధాని గౌహతికి చెందిన మోంజిత్ చెటియా దీనిపై ఫిర్యాదు చేశాడు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలతో దేశంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రేకెత్తిస్తున్నారని ఆరోపించాడు. శాంతి భద్రతలు, జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో గౌహతిలోని పాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో రాహుల్ గాంధీపై కేసు నమోదైంది. దేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతను ప్రమాదంలో పడేసే చర్యలకు ఆయన పాల్పడినట్లు అందులో ఆరోపించారు. రాహుల్ గాంధీపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## రైతు సోదరులారా దయచేసి ఆత్మహత్యలు చేసుకోకండి..

**జనవరి 19 తెలంగాణవీణ**

ఆదిలాబాద్ జిల్లాలో 24 గంటలు గడవకముందే రుణభారంతో మరో రైతు రాథోడ్ గోకుల్ ఆత్మహత్య చేసుకోవడం తీవ్రంగా కలచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ పూర్తి చేశామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్యాంకుల వేధింపులతో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల చావులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఉసురు ఎందుకు తీస్తున్నారని నిలదీశారు.రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రైతులకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందని తెలిపారు. వరుసగా జరుగుతున్న రైతుల ఆత్మహత్యలే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని.. అలాంటి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటం ఆడుతున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇప్పటి వరకు మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఇంత జరుగుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టాడని హరీశ్‌రావు విమర్శించారు. గతంలో రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియజేస్తున్న రైతులను అరెస్టు చేసి, పోలీస్ యాక్ట్ పేరుతో జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కారని విమర్శించారు. రుణమాఫీ జరగకపోవడంతో రైతులు కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ విసిగిపోతున్నారని అన్నారు. ఉన్న భూములు కుదవ పెట్టి అప్పులు తెస్తున్నారని.. ఆ అప్పులు చెల్లించలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ అని మభ్య పెట్టి.. 500 బోనస్ అని మోసం చేసి.. పెట్టుబడి సాయన్ని ఎగ్గొట్టడం వల్లే రైతులకు ఈ దురవస్థ వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు.






## దళపతి 70కు ప్లాన్.. విజయ్ ఏంటీ పవన్ కల్యాణ్ రూటులోనే వెళ్తున్నాడా..?

**జనవరి 19 తెలంగాణవీణ**

70 కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ ప్రస్తుతం దళపతి 69)తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. విజయ్ పొలిటికల్ జర్నీ నేపథ్యంలో హెచ్ వినోథ్ డైరెక్ట్ చేస్త్ను ఈ ప్రాజెక్ట్ చివరి సినిమా అని ప్రచారంలో ఉన్న విషయం తెలిసిందే. విజయ్ నుంచి ఇక సినిమాలుండవని తెలిసిన అభిమానులు తీవ్ర నిరాశలో మునిగిపోతున్నారు. వారి కోసం విజయ్ మనసు మార్చుకున్నాడా..? మరో సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడా..? అంటే తాజా కథనాలు అవుననే సమాధానం చెబుతున్నాయి.తాజాగా దళపతి 70 70సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది.

## నిరాహార దీక్ష చేసినా తప్పులేదు.. పద్మ పురస్కారాలపై నరేశ్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్ జనవరి-19తెలంగాణవీణ**

నటుడిగా, పొలిటిషియన్‌గా, సామాజిక కార్యకర్తగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు టాలీవుడ్ సీనియర్ యాక్టర్ నరేశ్. దశాబ్దాలుగా హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా భిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తున్నాడు.



## పేలిన పెట్రోల్ ట్యాంకర్.. 77 మంది దుర్మరణం


**న్యూఢిల్లీ:జనవరి 19 తెలంగాణవీణ**

పశ్చిమ ఆఫ్రికా దేశం నైజీరియాలో ఓ పెట్రోల్ ట్యాంకర్ (%ఖీబవశ్రీ ఝఅనివతీ%) పేలడంతో 77మంది మరణించారు. సెంట్రల్ నైజీరియాలోని నైజర్‌లో ఉన్న సులేజా ప్రాంతంలో కొంతమంది ఓ ట్యాంకర్ నుంచి మరో ట్యాంకర్‌లోకి జనరేటర్ ఉపయోగించి పెట్రోల్ పంపు చేస్తుండగా పేలుడు జరిగింది. దీంతో పెట్రోల్‌ను పంపు చేస్తున్నవారితోపాటు చుట్టుపక్కన పదుల మీటర్ల దూరంలో ఉన్నవారు కూడా మరణించినట్లు నైజీరియా ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ తెలిపింది. ఈ ప్రమాదంలో మరో 25 మంది గాయపడ్డారని పేర్కొంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. మృతుల్లో చాలామంది గుర్తించలేనంతగా కాలిపోయారని తెలిపింది.సరుకు రవాణాకు సరైన రైల్వే వ్యవస్థ లేకపోవడంతో నైజీరియాలో ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి. రెండు వారాల క్రితం డెల్టా స్టేట్‌లో ఫ్యూయల్ ట్యాంకర్ కోసం జరిగిన అల్లర్లలో ఐదుగురు మరణించారు. అదేవిధంగా గతేడాది అక్టోబర్‌లో పైప్‌లైన్ల నుంచి లీకవుతున్న పెట్రోల్‌ను పట్టుకోవడానికి జనాలు ఎగబడటంతో జరిగిన పేలుళ్లలో సుమారు 153 మంది మృతిచెందారు. నైజీరియాలో ఆర్థిక పరిస్థితులు అంతకంతకూ దిగజారడంతో గత 18 నెలల్లో చమురు ధరలు 400 శాతం పెరిగాయి.



## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల బరిలో 719 మంది అభ్యర్థులు..

### కేజ్రీవాల్ స్థానంలో అత్యధికంగా పోటీ



**న్యూఢిల్లీ: జనవరి 19 తెలంగాణవీణ**

దేశ రాజధాని ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 719 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. (%ణవశ్రీష్ట్రఱ ూశీశ్రీశ్రీం%) ఆప్ అధిపతి, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో పోటీ చేస్తున్నారు. మొత్తం 1,040 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉప సంహరణ గడువు తర్వాత 981 నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించారు. స్క్రూటినీ తర్వాత 477 నామినేషన్లను తిరస్కరించారు. దీంతో 719 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.కాగా, ఇద్దరు ఢిల్లీ మాజీ సీఎంల కుమారులైన బీజేపీకి చెందిన పర్వేష్ వర్మ (సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు), కాంగ్రెస్‌కు చెందిన సందీప్ దీక్షిత్ (షీలా దీక్షిత్ కుమారుడు) న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌తో తలపడుతున్నారు. అయితే ఈ స్థానం నుంచి అత్యధికంగా అభ్యర్థులు పోటీలో ఉన్నారు. గరిష్టంగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 29 మంది అభ్యర్థులు 40 నామినేషన్లు దాఖలు చేశారు. చివరకు 23 మంది పోటీలో నిలిచారు.మరోవైపు పటేల్ నగర్, కస్తూర్బా నగర్ స్థానాల్లో అత్యల్పంగా 5 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఒకే దశలో పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## తొంగిచూస్తున్న పరాయి పాలన

దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ అయిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కేంద్రంలో పదేండ్లుగా అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. సామాన్య జనాల జీవనస్థాయి రోజురోజుకు తగ్గిపోతూ, కేంద్ర పాలకుల ఆత్మీయులు నిమిష నిమిషానికి ఆర్థికంగా ఎదుగుతూ ఉండటం ఏమి సూచిస్తుంది? మెక్సికో లాంటి దేశాలలో జరుగుతున్నట్టు చివరికి సామాన్య ప్రజలు షాపుల మీద పడి దోచుకునే రోజు రాదా? ప్రజలంతా రెండు విషయాలు ఆలోచించాలి. రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య సోయి లేని ఈ పరిపాలన గురించి ప్రజలు ఏం చేయాలో నిర్ణయించుకునే సమయం వచ్చింది.ఇప్పుడు దేశంలో అధికారంలో ఉన్న జాతీయపార్టీలు ఏం చేస్తున్నాయో, ఇదివరకు ఏం చేశాయో అర్థం చేసుకోవాలి. పరిష్కార మార్గాన్ని కనుక్కోవాలి. ఏ రాష్ట్ర చరిత్ర చూసినా, స్వాతంత్ర్యానంతరం ఈ 77 ఏండ్లలో తమ రాష్ట్రాన్ని పాలించిన పార్టీల్లో ఏది బాగుందో విశ్లేషించుకోవాలి. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి జరిగిందా, ప్రాంతీయ పార్టీల పాలన బాగుందా పోల్చి లెక్కచూడాలి. ప్రతి రాష్ట్రంలోనూ అతికొద్ది కాలం పాలించినా, ప్రాంతీయ పార్టీల పాలనలోనే రాష్ట్రాల అభివృద్ధి జరిగిందని గ్రహించాలి. అవినీతి కాంగ్రెస్ పార్టీ, సంపన్నుల పక్షపాతి బీజేపీ పార్టీ కంటే కేసీఆర్, నితీశ్ కుమార్, నవీన్ పట్నాయక్, కేజ్రీవాల్ వంటి వారి పాలన బాగుందనే మాట నిర్వివాదాంశం.ప్రాంతీయ పార్టీ అధికారంలో ఉంటే మణిపూర్ మారణహోమం లాంటివి జరిగేవా? అంతేకాకుండా కేవలం ప్రాంతీయ పార్టీయే అని కాదు, వారికి ప్రాంతం మీద ప్రేమ ఉంటుంది. మన రాష్ట్ర ఉదాహరణే తీసుకుందాం. 1948 నుండీ పోలీసు యాక్షన్‌తో జరిగిన అన్యాయాలు, అత్యాచారాలలోంచి తేరుకొని 1952లో తెలంగాణ ప్రాంతీయుని ఆధ్వర్యంలో ఊపిరిపీల్చుకుంటుంటే, 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాల ముసుగులో ఆంధ్ర ప్రాంతాన్ని తెలంగాణలో కలిపారు జవహర్‌లా నెహ్రూ. అటువంటి పరిస్థితిలో ఏం జరుగుతుందో అదే జరిగింది. జాతీయ పార్టీ కాంగ్రెస్ పాలనతో ప్రాంతీయ రాజకీయ నాయకులు మరుగుజ్జులైపోయారు. వలస రాజకీయ నాయకులు యథేచ్ఛగా తెలంగాణ సంపద దోచుకున్నారు.కాంగ్రెస్‌ను ఓడించి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం హయాంలో దోపిడీ ఇంకా ఎక్కువైంది. ఎందుకంటే ఇది ప్రాంతీయ పార్టీ అయినా పరాయి ప్రాంత రాజకీయ నాయకులు పెత్తనం చేశారు. ఇక జాతీయ పార్టీ కాంగ్రెస్ అబద్ధాలకు, మాట ఇచ్చి తప్పటానికి తెలంగాణ ప్రాంతం ఎన్నిసార్లు మోసపోయిందో లెక్కలేదు.తెలంగాణ నిజమైన ప్రగతి 2014లో ప్రాంతాన్ని ప్రేమించే నాయకుడి పార్టీ అయిన బీఆర్ఎస్ ఆధ్వర్యంలోనే మొదలైంది. దేశంలో 7 దశాబ్దాలలో జరగనంత అభివృద్ధి పదేండ్లలో చూశారు రాష్ట్ర ప్రజలు. వ్యవసాయరంగం, పారిశ్రామిక రంగం, విద్యారంగం, సాంఘిక సంక్షేమం, సాంస్కృతిక రంగం- అన్నింటిలోనూ దూసుకుపోయి, అత్యధిక తలసరి ఆదాయం సాధించి దేశానికే ఒక ప్రాంతీయ పార్టీ పాలనలో రాష్ట్రాభివృద్ధి ఎంత పెరిగే అవకాశం ఉందో నిరూపించింది తెలంగాణ రాష్ట్రం తన సొంత పార్టీ ఆధ్వర్యంలో.కాలమహిమో, ఈవీఎం మహిమో తెలియదు కానీ, తెలంగాణకు మళ్లీ గ్రహణం పట్టింది. ఓటుకు నోటు కేసు నిందితుడు, పొరుగు రాష్ట్ర రాజకీయ నాయకుల అభిమానులు రాష్ట్రానికి పాలకులయ్యారు. నిజానికి కేంద్రీయ పార్టీ అయిన బీజేపీకి అధికార దాహం, కాంగ్రెస్‌కు ధన దాహం తప్ప, తెలంగాణ మీద ఆ పార్టీలలో ఉన్న ప్రాంతీయ నాయకులకు ఇసుమంత ప్రేమ కూడా లేదని మళ్లీ రుజువైంది. రాష్ట్రం మళ్లీ దోపిడీకి గురవుతున్నది. కాంగ్రెస్ హై కమాండ్‌కు నిధులు, పక్క రాష్ట్రానికి నీళ్లు ప్రవహిస్తున్నాయి. ఇక నియామకాల సంగతి సరేసరి. రాష్ట్రం అధోగతి పాలవుతుంటే కొత్త పరిశ్రమల సంగతి దేవుడెరుగు, ఉన్న రియల్ ఎస్టేట్ ప్రిస్టేజ్ కూడా కుప్పకూలింది. ఇక ఈ వలసవాద రాజకీయ నాయకుల దర్శకత్వంలో సాగుతున్న రాష్ట్ర పాలన ప్రజలు ఎన్నాళ్లు భరించగలరు? ఈ మధ్య చంద్రబాబు చేసిన ఒక వ్యాఖ్య వింటే నవ్వే కాదు, జాలి కూడా కలిగింది. 1834లో మొట్టమొదటి ఇంగ్లీషు మీడియం స్కూల్ మొదలైన తెలంగాణలో, విద్య అసలు లేదనీ, తానే పాఠశాలలు స్థాపించాననీ చంద్రబాబు చెప్పిన అబద్ధాలు ఎన్నో విన్నాం. ఇక 2014 నుంచీ 2023 దాకా జరిగిన ఆర్థికాభివృద్ధి తన 2020 విజన్ వల్ల వచ్చిందేనని 2004 నుంచీ అధికారంలో లేని చంద్రబాబు డప్పు కొట్టుకోవడం హాస్యాస్పదంగా లేదూ? అంతేకాదు, 2014 నుంచీ 2019 దాక ఆయన కలల రాజధాని ఎంత నిర్మించగలిగాడో కండ్లారా చూశాం. తెలంగాణకు ఆంధ్ర రాజకీయ నాయకుల అభిమానుల పాలన అవసరమా? నిజానికి కేంద్రీయ పార్టీ అయిన బీజేపీకి అధికార దాహం, కాంగ్రెస్‌కు ధన దాహం తప్ప, తెలంగాణ మీద ఆ పార్టీలలో ఉన్న ప్రాంతీయ నాయకులకు ఇసుమంత ప్రేమ కూడా లేదని మళ్లీ రుజువైంది. రాష్ట్రం మళ్లీ దోపిడీకి గురవుతున్నది. కాంగ్రెస్ హై కమాండ్‌కు నిధులు, పక్క రాష్ట్రానికి నీళ్లు ప్రవహిస్తున్నాయి.

మొదటిపేజీ తరువాయి

## బెంజ్ కారు ఉంటే.. అంబాసిడర్ కారు ఎందుకు ఇచ్చినట్లు?

స్థానిక ప్రజాప్రతినిధులకు కూడా సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. నిజామాబాద్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పసుపుబోర్డు ఏర్పాటుపై మీడియాతో మాట్లాడారు. 2014లో తాను ఎంపీగా ఎన్నికైన నెల రోజుల్లోనే అప్పటి వాణిజ్య శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు పసుపు బోర్డు గురించి లేఖ రాసినట్లు గుర్తుచేశారు. ప్రధాని మోదీని రెండు సార్లు కలిశానని చెప్పారు.పసుపు బోర్డుకు ప్రయత్నం చేస్తేనే పసుపు ఆధారంగా రావాల్సిన పరిశ్రమల కోసం కృషి చేశాన్నారు. పసుపుకు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశానని తెలిపారు. ఐదేండ్లు ఎంపీగా త్రిముఖవ్యూహంతో అలుపెరగని పోరాటం చేశానని పేర్కొన్నారు. కేవలం బోర్డు రావడం మాత్రమే సరిపోదని, మద్దతు ధర ఉంటేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల నుంచి నాణ్యతలేని పసుపు దిగుమతి అవుతుందని, దాంతో రైతులు నష్టపోతున్నారని చెప్పారు. పసుపు దిగుమతులను నియంత్రించాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నానని వెల్లడించారు. 2014లో 8 లక్షల క్వింటాళ్లు దిగుమతవుతే.. ఇప్పుడది రెట్టింపయ్యింది చెప్పారు. ఏటేటా దిగుమతులు పెరుగుతున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేవలం రాజకీయం కోసం పసుపు బోర్డు కాకపోతే.. వెంటనే దిగుమతులపై నియంత్రణ విధించాలని డిమాండ్ చేశారు. వెంటనే పసుపుకు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించాలన్నారు.'ఎంపీ అర్వింద్‌కు వెకిలి మాటలు మాట్లాడడం అలవాటే. తాము పసుపు బోర్డు డిమాండ్ చేసే నాటికి ఆయన అసలు రాజకీయాల్లోనే లేరు. కాంగ్రెస్ పార్టీలో ఆయన తండ్రిచాటు బిడ్డగా ఉన్నారు. ఎంపీగా గెలిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని బాండ్ పేపర్‌పై రాసిచ్చిన అర్వింద్.. గెలిచిన తర్వాత పసుపు బోర్డు కంటే స్పైసెస్ బోర్డే బాగుటుందన్నారు. తాము కేంద్రంపై పదేపదే ఒత్తిడి చేయడంతోనే ఆ స్పైసెస్ బోర్డు కార్యాలయం ఏర్పాటైంది. అది కూడా ఆయన గొప్పతనమని అర్వింద్ మాట్లాడడం హాస్యాస్పదం. స్పైసెస్ బోర్డు బెంజ్ కారులాంటిది.. పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని అర్వింద్ అన్నారు. ఒకవేళ బెంజ్ కారు ఉంటే.. అంబాసిడర్ కారు ఎందుకు ఇచ్చినట్లు?. ఎందుకు ఇంత వైరాధ్యంతో రకరకాల మాటలు చెబుతున్నారు?. ఎంపీ అర్వింద్ గాలి మాటలు మాట్లాడడం మానేయాలి. ఎవరు ఏం చేయకున్నా ప్రతి మూడో సంవత్సరం పసుపు ధర పెరుగుతుంది. కానీ అది తన ఘనత అని అర్వింద్ చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది.రైతాంగాన్ని బీజేపీ మోసం చేయడం ఆపేయాలి. స్పైసెస్ పార్కు ఏర్పాటుకు వేల్పూర్ వద్ద కేసీఆర్ ప్రభుత్వం 42 ఎకరాలు కేటాయించారు. ఆ పార్కులో పసుపు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. జాక్రాన్‌పల్లిలో విమానాశ్రయానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించింది. అక్కడ ఎయిర్ పోర్టు తీసుకురావాలని' ఎంపీ అర్వింద్‌ను కవిత డిమాండ్ చేశారు.

## కోత్వాలు గూడ లో ఘనంగా మల్లన్న జాతర.

### - పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. కౌన్సిలర్ లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్ .

**శంషాబాద్ జనవరి 19. తెలంగాణవీణ .**

శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కోత్వాల్ గూడ లో మల్లన్న జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా జరిగే జాతర ఉత్సవాలలో భాగంగా జరిగిన మల్లన్న జాతర. కళ్యాణోత్సవంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . కోత్వాలు కూడా తో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పగడాల లక్ష్మి శ్రీనివాస్ గౌడ్.

మాజీ జడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్. మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి. వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్. కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్, , సంజయ్ యాదవ్. తోకల మురళి యాదవ్. పోతుగంటి దయానంద్ , గ్రామ ప్రముఖులు రామచంద్ర యాదవ్ అల్వాల్ అంజయ్య. కర్ణం జ్ఞానేశ్వర్ యాదవ్. నరేందర్ యాదవ్. రాజు యాదవ్. గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్. కర్ణం జగదీశ్వర్ యాదవ్. పగడాల సిద్దేశ్వర గౌడ్. లింగమయ్య యాదవ్. లింగం యాదవ్. బాబుల్ యాదవ్. గుర్రంపల్లి కృష్ణ యాదవ్ కర్ణం శ్రీనివాస్ యాదవ. కొత్త కాపు రాజిరెడ్డి . ప్రవీణ్ యాదవ్. మహేష్ యాదవ్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతి అందజేసిన పెద్దతుప్రా మాజీ సర్పంచ్ బిక్యా నాయక్ ..

**శంషాబాద్. జనవరి 19. తెలంగాణవీణ .**

క్రీడాకారులకు ఎప్పుడూ అండగా ఉంటూ వారికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని పెద్ద తూప్రా మాజీ సర్పంచ్ మూడవత్ బిక్యా నాయక్ పేర్కొన్నారు. పెద్ద తూప్రా తండాలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో టోర్నమెంట్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాలీ బాల్ టోర్నమెంట్ సీజన్ 2 నిర్వహించడం ద్వారా యువతను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో విజేత గా నిలిచినా జట్టు కు 5555 రూపాయలు నగదు బహుమతి ఇవ్వడం జరింగింది. ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు దిద్యాల శ్రీనివాస్. మాజీ సర్పంచ్ బీక్య నాయక్. అసలీ రాములు. గ్రామ పెద్దలు రాము నాయక్. మున్య నాయక్. రాంజీ నాయక్. రెడ్యానాయక్. హీర్య. గణేష్. భాస్కర్. రవి. లక్ష్మణ్ . రవి తదితరులు పాల్గొనడం జరిగింది



మొదటిపేజీ తరువాయి

## దళపతి 70కు ప్లాన్..

వెంకట్ ప్రభు విజయ్ కోసం ఓ స్క్రిప్ట్ సిద్ధం చేశాడని.. అన్నీ అనుకున్నట్టుగానే కుదిరితే ఈ సినిమాను వెంకట్ ప్రభు డైరెక్ట్ చేస్తాడని ట్రేడ్ ఎనలిస్టులె చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు లోకేశ్ కనగరాజ్ డైరెక్షన్‌లో విజయ్ నటించిన లియో సినిమాకు సీక్వెల్ రాబోతుందని అప్పట్లో వార్తలు తెరపైకి వచ్చాయి. ఇప్పుడిదే ప్రాజెక్ట్ మళ్లీ లైన్‌లోకి వచ్చేసింది.సెవెన్ స్క్రీన్ స్టూడియో విజయ్‌తో లియో2 ప్రకటించేందుకు ప్లాన్ చేస్తుందట. మరి దళపతి 70 ప్రాజెక్ట్‌గా ఏ సినిమా వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. పవన్ కల్యాణ్ పొలిటికల్ ఎంట్రీ తర్వాత సినిమాలకు గుడ్ బై చెబుతున్నట్టు ప్రకటించినా.. ఆ తర్వాత చిరంజీవి సూచనల ప్రకారం ఓ వైపు సినిమాలు చేస్తూనే మరోవైపు విజయవంతంగా డిప్యూటీ సీఎంగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిసిందే. ఇక విజయ్ కూడా ఇదే లైన్‌లో వెళ్తూ సినిమాలు, రాజకీయాలను బ్యాలెన్స్ చేసుకుంటూ వెళ్లాలనుకుంటున్నాడని ఇండస్ట్రీ అంతటా జోరుగా టాక్ నడుస్తోంది.దళపతి 69 చిత్రంలో పూజా హెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ కొనసాగుతోంది. దళపతి 69లో ప్రకాశ్ రాజ్, ప్రియమణి, నరేన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, బాబీడియోల్, కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం వైశ్య భవన్ లో ఎమ్మార్పీఎస్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే వేయి గొంతుకలు, లక్ష డప్పులు మాదిగల మహా ప్రదర్శన కోసం మండల కేంద్రం నుండి సీనియర్ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలి ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా కొనసాగుతున్న పోరాటం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, డప్పులు భుజాన వేసుకొని పెద్ద సంఖ్యలో హైదరాబాద్ తరలి రావడానికి సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పి రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో, కన్వీనర్, సావనపెల్లి రాకేష్ మాదిగ మాదిగ దండోరా కళామండలి జిల్లా ఉపాధ్యక్షులు పసుల బాల్ రాజు మాదిగ, మండల ఉపాధ్యక్షులు పట్నం మహేందర్ ,ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేష్ ,మండల సీనియర్ నాయకులు తడ్కపెల్లి భూమయ్య మాది పసుల వెంకట్ మాదిగ,ర్యాగటి దేవదాసు మాదిగ,గన్నేరం నర్సయ్య కాసుపాక శంకర్ ,కాసుపాక రాములు మా ,పసుల బాబు ,ర్యాగటి రమేష్ , తదితరులు పాల్గొన్నారు..



## ప్రభుత్వం మారినా.. తీరు మార్చుకోని అధికారులు

### - పట్టణ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్

**మెట్ పల్లి తెలంగాణవీణ(జనవరి19)**



ప్రభుత్వం మారిన కొందరు అధికారులు తమ తీరు మార్చుకోవడం లేదని పట్టణ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్ మండిపడ్డారు.ఆయన ఆదివారం మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడాతు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలకులు మొదలుకొని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు, కుమ్మక్కై ప్రజాధనాన్ని లూటీ చేశారని ప్రస్తుత ప్రభుత్వంలో కూడా కొందరు అధికారులు తమ తీరు మార్చుకోకుండా అదే వైఖరిని కొనసాగిస్తున్నారని ఆరోపించారు.ఇటీవల బదిలీపై వెళ్లిన స్థానిక రెవెన్యూ మండల సర్వేయర్ అవినీతికి పాల్పడ్డట్లు రైతులు ఆరోపించారని, కొందరు రైతులు జిల్లా ప్రజావాణిలో సైతం ఆయనపై ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు.అలాగే సర్పంచుల పదవీకాలం ముగిసి వారి స్థానంలో విధులు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యనిర్వాక అధికారులు నియోజకవర్గంలోని పలు గ్రామపంచాయతీల్లో ప్రజల దగ్గర చేతివాటం ప్రదర్శిస్తూ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేస్తున్నారని,ఇప్పటికైనా వారు తీరు మార్చుకోకపోతే వారిపై ఖచ్చితమైన ఆధారాలతో నివేదిక రూపొందించి సీఎం రేవంత్ రెడ్డికి సమర్పిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా కాసారం నారాయణ దశదినకర్మ .

**శంషాబాద్. జనవరి 19. తెలంగాణవీణ**

శంషాబాద్ మండల పరిధిలోని హమిదుల్లా నగర్ గ్రామ మాజీ కోఆప్షన్ సభ్యుడు కాసారం రాజు తండ్రి కాసారం నారాయణ యాదవ్ దశదినకర్మ ఆదివారం నిర్వహించారు. హమీదుల్లా నగర్ లో జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులతో పాటు గ్రామ ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్. కాసారం రాజు యాదవ్. సంగీత, మహేందర్ యాదవ్, శ్వేత బుచ్చమ్మ. నరసింహ యాదవ్, అనిల్ యాదవ్, అపర్ణ, మధు యాదవ్, పవన్ యాదవ్ లడ్డు యాదవ్, అర్చన. సాయికిరణ్ తో పాటు వెంకటేష్ యాదవ్, శేఖర్ యాదవ్, సురేందర్ యాదవ్, నాగేష్ యాదవ్, సతీష్ యాదవ్, రమేష్ యాదవ్, కుమార్ యాదవ్, భాస్కర్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు కాసారం రాజు యాదవ్ కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు




తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# టీయూడబ్ల్యూజే(ఐజేయూ) అచ్చంపేట డివిజన్ అధ్యక్షుడిగా సాయిబాబు

**తెలంగాణవీణ , అచ్చంపేట:**



అచ్చంపేట డివిజన్ టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నూతన కమిటీని రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములునాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్ణయ్య, శ్యాంసుందర్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేసోజు సాయిబాబు, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి వెంకటయ్య, కోశాధికారిగా లక్ష్మీపతి, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, వెంకటేష్, తాహేర్, హరీష్, సహాయ కార్యదర్శులుగా రాములునాయక్, రవీందర్, సాధిక్, గౌరవాధ్యక్షులుగా శ్రీనివాసరావు, రాజు, వెంకటేష్, గౌరవ సలహాదారులుగా బాల్‌రాజు, శేఖర్, ప్రచార కార్యదర్శులుగా ఎగ్బాల్, సహజానందం, మండలాల కన్వీనర్లుగా ఆంజనేయులు(అచ్చంపేట), నిరంజన్‌గౌడ్(బల్మూర్), ప్రవీణ్(పదర), బుచ్చయ్య(అమ్రాబాద్), బాలరాజు(ఉప్పునుంతల), శంకర్‌నాయక్(లింగాల), నరేష్(చారగొండ), నరేష్(వంగూరు)లను ఎన్నుకున్నారు. నూతన కమిటీకి పలువురు పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు.

# సందడిగా కుంగ్ ఫూ కరాటే పోటీలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

న్యూ షావోలిన్ కుంగ్ ఫూ ఇంటర్నేషనల్ హైదరాబాద్ ఆధ్వర్యంలోఆదివారం తార్నాకలోని మర్రి కృష్ణా హాల్లో 2వ నేషనల్ ఓపెన్ కుంగ్ ఫూ అండ్ కరాటే చాంపియన్ షిప్-2025 ఒక్క రోజు పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జాతీయ స్థాయి నుంచి వివిధ కేటగిరీల్లో దాదాపు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కుంగ్ ఫూ, కరాటే, టైక్వాండో, ఎంఎంఏ, సిలామ్బాంమ్, కాటా ఫోమ్,కుమిటీ, వెపన్ ఫోమ్, టీమ్ ఫోమ్ తదితర విభాగాల్లో క్రీడాకారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్, గ్రాండ్ మాస్టర్ ఎస్. కుమార్ చేతుల మీదుగా ట్రోఫీలను, సర్టిఫికేట్లు, బెల్టులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాట్ టు హిట్ బట్ టు బి ఫిట్ అని సందేశం ఇచ్చారు. దీంతో క్రమ శిక్షణ అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్ట్రక్టర్ వెంకట స్వామి, శ్రీనివాస్ డ్డి తదితరులున్నారు.






# సమాజ శ్రేయస్సుకు పత్రికలు దోహదపడాలి

## - బిజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లిమాధవి

## తెలంగాణవీణ, జీఎస్9టీవీ క్యాలేండర్ అవిష్కరణ ....

**తెలంగాణవీణ, బాచుపల్లి**

ప్రజా సమస్యల పరిష్కరంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందనీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లిమాధవి పేర్కొన్నారు. ఆదివారం 'తెలంగాణవీణ, జీఎస్9టీవీ' నూతన సంవత్సర క్యాలేండర్ అవిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పత్రికా రంగంలో తెలంగాణవీణ నూతన అవిష్కరణలకు దోహదం చేస్తూ, సమాజ శ్రేయస్సులకు పాటుపడాలని పలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ డాకటర్ ఎస్. మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కన్వీనర్ శేకర్ యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజ్జెల్లి సంతోష్ కుమార్, బాచుపల్లి నూతనంగా నియమయం అయిన బీజేపీ అధ్యక్షులు ఎన్ ప్రసాద్ రాజు, ఒకటవ డివిజ.న్ కార్పొరేటర్ విజయలక్ష్మి, ప్రగతినగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరీ, నిజాంపేట్ మండల అధ్యక్షులుభిక్షపతియాదవ్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ కార్తీక్, జిల్లా కార్యదర్శి మేద్చులం అతీష్ బాబు, బాచుపల్లి బీజేవైఎం అధ్యక్షులు భూపాల్ రెడ్డి, 21 డివిజన్ అధ్యక్షులు వినత్ రెడ్డిలు పాల్గొన్నారు.







# మేడ్చల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

## - ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి

## రూ. 2.40 కోట్లతో దమ్మాయిగూడ మున్సిపాల్టిలో అభివృద్ధి పనులు...





**తెలంగాణవీణ, కీసర :**

మేడ్చల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నియెజకవర్గ పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపాలిటీలో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 2.40 కోట్ల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ ఛైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ తో కలిసి శ్రీకారం చుట్టారు. ఆర్జీకే కాలనీలోని రూ . 75 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణపనులను , 4వ వార్డులో రూ. 70 లక్షలతో సీసీ రోడ్లు, భూగర్భ మురుగు నీటి కాలువ నిర్మాణ పనులు, 8వ వార్డులో రూ. 28 లక్షలతో సీసీ రోడ్లు, భూగర్భ మురుగునీటి కాలువ నిర్మాణ పనులు, 13వ వార్డులో రూ. 25 లక్షలతో సీసీ రోడ్డు పనులు, 14వ వార్డులో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు పనులు, 17వ వార్డులో రూ. 13.50 లక్షలతో సీసీ రోడ్డు, భూగర్భ మురుగు నీటి కాలువ నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తాననీ, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారామే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలకు కావల్సిన మౌళిక వసతులను మెరుగు పర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగమణి, డిఈఈ బాలమురళి, కౌన్సిలర్లు రామారం శ్రీహరి గౌడ్, వసుపతి రమేష్ గౌడ్, సంపన్ బోల్ స్వప్నగౌడ్, మంగళపురి వెంకటేష్, నాను నాయక్, మోర మౌనిక, నాయకులు వసుపతి శ్రీకాంత్ గౌడ్, సంపనబోల్ హరి గౌడ్, మోర నరహరి రెడ్డితో పాటు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బోర్డు మీటింగ్ లో తీసుకున్న నిర్ణయాలు కార్మికుల సమస్యలు తీర్చేవిగా లేవు...

## బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్

**తెలంగాణ వీణ, హైదరాబాద్....**

ఆర్టీసీ బోర్డు మీటింగ్ జరిగిన సందర్భంగా బోర్డులో తీసుకున్నటువంటి నిర్ణయాలు ఆర్టీసీ కార్మికులకు ఏ రకంగా కూడా ఉపయోగపడకుండా ఉన్నటువంటి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని, ఆర్టీసీ కార్మికులకు చాలా సమస్యలున్నాయి కానీ బోర్డు మీటింగ్లో కార్మికులకు ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకొని పరిస్థితి తీసుకువచ్చారని ఆర్టీసీ జేఏసీ కో కన్వీనర్ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన సికింద్రాబాద్ లో మాట్లాడుతూ ఆర్టీసీలో రిక్రూట్మెంట్ గురించి మాట్లాడలేదని, కొత్త బస్సులు కొనుగోలు కోసం మాట్లాడలేదని, కార్మికులకు రావాల్సినటువంటి బకాయిల చెల్లింపు ఊసే లేదన్నారు. కార్మికులకు సంబంధించిన 2021 సంవత్సరానికి సంబంధించినటువంటి ప్లేస్ కెళ్ళి విషయం మాట్లాడలేదు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం విషయం మాట్లాడలేదని, కార్మికులకి 2017 కు సంబంధించిన బకాయిల కోసం మాట్లాడలేదని, మహాలక్ష్మి ద్వారా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల కోసం మాట్లాడలేదన్నారు. కండక్టర్లకు కొత్త టిమ్ము మెషిన్లు కోసం చర్చించిలేదన్నారు.గత పది సంవత్సరాల నుంచి ఆర్టీసీలో 16,000 మంది కార్మికులు సూపర్వైజర్లు రిటైర్మెంట్ అయ్యారని రిటైర్మెంట్ అయిన వారికి సెటిల్మెంట్ ఇప్పటికి కూడా అవ్వట%శీ% లేదన్నారు. వీటి కోసం బోర్డులో మాట్లాడలేదుకాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి కార్మికుల సమస్యల్ని ఇంప్లిమెంట్ చేయాలని కోరుకుంటున్నామని సుద్దాల సురేష్ పేర్కొన్నారు. వీటన్నిటికీ కారణం ఆర్టీసీ బోర్డులో కార్మిక నాయకులు లేకపోవడం వల్లనే ఇంత అన్యాయం ఆర్టీసీ కార్మికులకు జరుగుతుందనేది తెలియజేస్తున్నామని సుద్దాల సురేష్ఆర్టీసీ జేఏసీ కోకన్వీనర్ పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**చిట్యాల జనవరి 19 తెలంగాణవీణ న్యూస్**



చిట్యాల మండలం జూకల్ గ్రామంలో ఇటీవల మరణించిన కీ.శే.మొలుగురి సారమ్మ మరియు కీ.శే. చిదిరాల వెంకట్ రెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అనంతరం చిట్యాల టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ కుమార్తె నవ్య ఆత్మహత్య చేసుకొని మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదే విదంగా చిట్యాల మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కీ.శే ముస్సాపూరి లక్ష్మి మరియు కీ.శే పెరుమండ్ల జగన్ గారు మరణించగ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారువారి వెంట మండల బీఆర్ఎస్ అధ్యక్షులు అల్లం రవీందర్ మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ యాదవ్ యూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్ మండల నాయకులు ఎరుకోండ రాజేందర్ పుట్టపాక మహేందర్ జంబుల తిరుపతి జాంబుల చంద్రమౌళి స్వామి దాస్ ఆనంద్ రెడ్డి కొడారి రవి స్వామి పిట్ట సురేష్ రామణాచారి దామర రాజు పెరుమండ్ల రవీందర్ అరపెల్లి సమ్మయ్య చేరి రవీందర్ ఏలేటి రాజు ముసపురి రవీందర్ ఉప్పుల తిరుపతి మర్రి నరేష్ అన్న శ్రీను తాటిపెల్లి శ్రీను కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



20 సోమవారం జనవరి 2025
తెలంగాణ వీణ
హైదరాబాద్

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా కాప్రా సర్కిల్ ...

## ఆగని అదనపు అంతస్తుల నిర్మాణాలు...-పట్టించుకోని అధికారులు...

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రా సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో నిబంధనలను ఉల్లంఘించి అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాఅధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరొపనలు వినిపిస్తున్నాయి. కాప్రా, ఏఎస్ రావునగర్, చర్లపల్లి , మీర్పేట్ హెచ్బీకాలనీ, నాచారం, మల్లాపూర్ డివిజన్ ల పరిధిలో విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై అక్రమ నిర్మాణాలను ప్రొత్సహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరొపిస్తున్నారు. కాప్రా, ఎ ఎస్ రావునగర్, చర్లపల్లి, పద్మశాలి టౌన్ షిప్, హెచ్బీకాలనీ, మల్లాపూర్ ప్రాంతాల్లోని పలు కాలనీల్లో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. జమ్మిగడ్డ సమీపంలోని శ్రీనగర్ కాలనీ, హరిత ఎన్ క్లేవ్ లో నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. చర్లపల్లి డివిజన్ లో నాలా సమీపంలోనే అనుమతులు లేకుండా షెటర్ల నిర్మాణం కొనసాగుతుంది. సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న నిర్మాణాలపై పర్యవేక్షణ లొపించడంతో నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు







# నూతన గృహం ప్రారంభోత్సవానికి మాజి జడ్పీటీసీ కాంజర్ల భాస్కర్

**తెలంగాణవీణ20 జనవరి 2025 మొయినాబాద్ ప్రతినిధి**

చేవెళ్ల నియోజకవర్గం,మొయినాబాద్ మండలం,హిమాయత్ నగర్ గ్రామం అంబేద్కర్ సంఘ మాజి అధ్యక్షులు షాబాద్ దర్శన్ మరియు షాబాద్ అనసూజా నూతన గృహప్రవేశం కార్యక్రమానికి మొయినాబాద్ మండలం మాజి జడ్పీటీసీ కాంజర్ల భాస్కర్,మెథడిస్ సంఘ పాస్టర్ విజయ రత్నం, మొయినాబాద్ మండలం యాదవ్ల సంఘం అధ్యక్షులు ముదిగొండ రావియాదవ్,చిల్కూర్ మాజి సర్పంచ్ అంద్రు చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేశారు అనంతరం వాళ్లకు అభినందనలు తెలిపారు..ఈ ఈ కార్యక్రమంలో,హిమాయత్ నగర్ మాజి ఉప్ప సర్పంచ్ శ్యామ్ రావు,షాబాద్ రాజు,నాథనేల్,బాబురావు, కిష్టమయ్య,నగేష్,తదితరులు పాల్గొన్నారు....







# సమాజాన్ని జాగృతం చేయడంలో పత్రికల పాత్ర కీలకం

## -మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి

**తెలంగాణ వీణ, హైదరాబాద్ ....**

సమాజాన్ని జాగృతం చేయడంలో పత్రికల పాత్ర కీలమని మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి అన్నారు.టివైజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కన్నుల పండుగగా జరిగింది. తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీవైజేఏఫ్) రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి,సభ అధ్యక్షులు కోలేటి దామోదర్,సినీ నటులు నరేష్, పవిత్ర, జయసుధ, శివబాలాజీ లు ఆవిష్కరించారు.అందాల నటుడు శోభన్ బాబు 89వ జయంతి వేడుకలను పురస్కరించుకొని తెలుగు భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ శోభన్ బాబు సేవా సమితి,సిల్ వెల్ కార్పొరేషన్-శృతిలయ పౌండేషన్ వారు హైదరాబాద్ రవీంద్రభారతిలో సినీ స్వరాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శోభన్ బాబు 69 సినీ స్వరాలను నటుడు నరేష్ కు బహుకరించారు.అదేవిధంగా డాక్టర్ తనుగుల జితేందర్ రావు నీ శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... టి వై జే ఎఫ్ యూనిట్ ద్వారా డాక్టర్ తనుగుల జితేందర్ రావు తన సేవలను కొనసాగించడం అభినందనీయం అని అన్నారు.జర్నలిజం అనేది ఒక పవిత్రమైన వృత్తి అని,సమాజం పట్ల బాధ్యత గల వారిని గుర్తించి గౌరవించడం గొప్ప విషయమన్నారు.ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేది మీడియానేనన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు,ప్రభుత్వాలకు మధ్య వారధిగా జర్నలిస్టులు అందించే సేవలు గొప్పవి వారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహ రావు,సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ రఫీ, శోభన్ బాబు అఖిలభారత సేవా సమితి అధ్యక్షులు సుధాకర్ బాబు,శృతిలయ చైర్మన్ బక్క భీమ్ రెడ్డి,శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని,ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమ భోగరాజు,శోభన్ బాబు సేవాసమితి సేవాకర్తలు, ప్రముఖ గాయనీగాయకులు పాల్గొన్నారు.





# సమాజాన్ని జాగృతం చేయడంలో పత్రికల పాత్ర కీలకం

## -మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి

**తెలంగాణ వీణ, హైదరాబాద్ ....**

సమాజాన్ని జాగృతం చేయడంలో పత్రికల పాత్ర కీలమని మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి అన్నారు.టివైజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కన్నుల పండుగగా జరిగింది. తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీవైజేఏఫ్) రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి,సభ అధ్యక్షులు కోలేటి దామోదర్,సినీ నటులు నరేష్, పవిత్ర, జయసుధ, శివబాలాజీ లు ఆవిష్కరించారు.అందాల నటుడు శోభన్ బాబు 89వ జయంతి వేడుకలను పురస్కరించుకొని తెలుగు భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ శోభన్ బాబు సేవా సమితి,సిల్ వెల్ కార్పొరేషన్-శృతిలయ పౌండేషన్ వారు హైదరాబాద్ రవీంద్రభారతిలో సినీ స్వరాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శోభన్ బాబు 69 సినీ స్వరాలను నటుడు నరేష్ కు బహుకరించారు.అదేవిధంగా డాక్టర్ తనుగుల జితేందర్ రావు నీ శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... టి వై జే ఎఫ్ యూనిట్ ద్వారా డాక్టర్ తనుగుల జితేందర్ రావు తన సేవలను కొనసాగించడం అభినందనీయం అని అన్నారు.జర్నలిజం అనేది ఒక పవిత్రమైన వృత్తి అని,సమాజం పట్ల బాధ్యత గల వారిని గుర్తించి గౌరవించడం గొప్ప విషయమన్నారు.ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేది మీడియానేనన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు,ప్రభుత్వాలకు మధ్య వారధిగా జర్నలిస్టులు అందించే సేవలు గొప్పవి వారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహ రావు,సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ రఫీ, శోభన్ బాబు అఖిలభారత సేవా సమితి అధ్యక్షులు సుధాకర్ బాబు,శృతిలయ చైర్మన్ బక్క భీమ్ రెడ్డి,శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని,ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమ భోగరాజు,శోభన్ బాబు సేవాసమితి సేవాకర్తలు, ప్రముఖ గాయనీగాయకులు పాల్గొన్నారు.






# గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి

- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు కృషి
- ఆదిలాబాద్ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ ప్రధాన ప్రతినిధి**

**తెలంగాణవీణ**

:రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనని ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీకి కృషి చేస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు..ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది ... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో తనవంతుగా పోరాటం చేస్తానన్నారు..శాసనమండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు.. విద్యావంతులు, మేధావులకు వేదికగా శాసనమండలిని మార్చాలనే లక్ష్యం తో ముందుకు సాగుతున్నానని గతంలో గెలిచినవారు పట్టించుకోలేదని, నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలోని నిరుద్యోగు లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తా అన్నారు...- రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు...తనను సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికి ఇవన్నీ తీస్తానని అన్నారు... రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు...రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు ..317 %+.ూ% తో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు..ఆ సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు..అదేవిధంగా రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు కృషి చేస్తానన్నారు..నగదు రహిత హెల్త్ స్కీంను అమలు చేసి ఉద్యోగులు పడే ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.... పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని. దీని ద్వారా 3వేల గంటల నిడివి గల నాణ్యమైన బోధన ఉద్యోగార్థులకు అందిస్తామన్నారు. దీనిని నిరుద్యో గులు ఉపయోగించుకుని రాబోవు ఉద్యోగ పరీక్షలలో విజయం సాధించాలన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నయని ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని, దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ






సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉచితంగా కోచింగ్ అందిస్తున్నామని, నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్ని కల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. దీని కోసం కరీంనగర్, ఆదిలాబాద్, నిజామా బాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది పట్టభద్రులను కలిశానన్నారు.... మరోవైపు ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజురీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.

## గురుకులాల్లో అంతర్గత సమస్యలపై దృష్టి పెట్టండి...

### గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్.

**కరీంనగర్ తెలంగాణవీణ**



రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు గురుకులాల్లో ఉన్న అంతర్గత సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు.

ఇటీవల ప్రభుత్వం గురుకులాలకు స్పెషల్ ఆఫీసర్లను కేటాయించింది. అయితే స్పెషల్ ఆఫీసర్లు ఆయా గురుకులాల్లో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి వాటిని జిల్లా కలెక్టర్లు దృష్టికి తీసుకుపోవాలని ప్రభుత్వం సూచించింది.అయినప్పటికీ స్పెషల్ ఆఫీసర్లు ఇంకా గురుకులాల అంతర్గత సమస్యలపై కలెక్టర్లకు, ప్రభుత్వానికి చెప్పడంలో వెనుకంజలోనే ఉన్నారని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా పిల్లలకు మెను పెంచి గొప్ప మానవత్వాన్ని చాటుకున్నదని అన్నారు.అలాగే అంతర్గతంగా ఉన్న చిన్న, చిన్న సమస్యలను స్పీడ్ గా పరిష్కరించడంలో అధికారులు విఫలం అవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా గురుకులాల్లో అంతర్గతంగా ఉన్న సమస్యలను వెంటనే జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు పరిష్కరించాలని ఆయన కోరారు.ప్రభుత్వం వేల కోట్లు కేటాయించి గురుకులాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నప్పటికీ అంతర్గతంగా ఉన్న చిన్న, చిన్న సమస్యల మూలంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం మంచి ఫలితాల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ గురుకుల తో పాటు , ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని మొగురం రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## పటాన్చెరులో ఘనంగా ప్రారంభమైన 35వ మైత్రి క్రికెట్ కప్ పోటీలు

### – ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు / జనవరి 19/ తెలంగాణవీణ :**

నేటి తరం యువత క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 35వ మైత్రి క్రికెట్ ట్రోఫీని ఆదివారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని క్రీడారంగానికి కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం 7 కోట్ల 50 లక్షల రూపాయలతో ఆధునిక వసతులతో మైదానాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గత 35 సంవత్సరాలుగా ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఘనత మైత్రి క్రికెట్ క్లబ్ కి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత రెడ్డి, పారిశ్రామికవేత్తలు కే. సత్యనారాయణరెడ్డి, సి. సత్యనారాయణ రెడ్డి, సిఐ వినాయక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహ రెడ్డి, అఫ్జల్, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ప్రగతి అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన

### – ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు / జనవరి 19/ తెలంగాణవీణ :**

సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు పట్టణంలో గల ప్రగతి అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం ఎంతో సంతోషకరమని , నూతన సంవత్సరంలో పటాన్ చేరు నియోజకవర్గ ప్రజలు దేవుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రగతి అసోసియేషన్ అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగసాని శ్రీనివాస్, పెద్ద బోయిన జగన్, జనరల్ సెక్రటరీ మస్కూరి నాగేష్ ,ఆర్గనైజర్ సెక్రెటరీ నాగసాని రమేష్ ,కోశాధికారి నాగసాని నాగరాజ్ ,ముఖ్య సలహాదారులు కే వేణు, జాయింట్ సెక్రటరీ బంగ్లా కాడి శ్రీనివాస్, సలహాదారులు నీరుడి వీరయ్య, నీరుడి ఆంజనేయులు ,ఆర్గనైజర్ సెక్రెటరీ పెద్ద బోయిన కృష్ణ, కమిటీ మెంబర్ మస్కురి రాజు, సమాచార కార్యదర్శి పి మాణిక్ ప్రభ తదితరులు పాల్గొన్నారు.



## న్యాయ వాదుల క్రికెట్ పోటీలను ప్రారంభించిన న్యాయమూర్తి.

**కరీంనగర్ తెలంగాణవీణ**

ప్రతి రోజు బిజి బిజి గా ఉండే న్యాయ వాదులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీలను కరీంనగర్ జిల్లా స్పెషల్ కోర్టు (ఎసిపి) న్యాయ మూర్తి కుమార్ వివేక్ పోటీలను ప్రారంభించారు. ఆదివారం స్థానిక లయోలా కళాశాల రేకుర్తి లో నిర్వహించిన న్యాయ వాదుల క్రికెట్ పోటీలను న్యాయ మూర్తులు లక్ష్మి కుమారి, బానోతు రాజేశ్వర్ క్రికెట్ పోటీలను ప్రారంబించి మొదట బ్యాట్, బౌలింగ్ వేసి న్యాయ వాదులను క్రీడ స్ఫూర్తి కల్పించారు. న్యాయ వాదులు ఏ, బి, సి, డి, ఈ టీమ్ లుగా ఏర్పడి పోటీలు జరుగగా ఫైనల్ లో సి టీమ్ డి టీమ్ మధ్య పోటీలో సి టీం విన్నర్ గా, డి టీము రన్నర్ గా గెలిచారు. కార్యక్రమం లో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులతో పాటు కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. క్రికెట్ ఇన్చార్జి లుగా మడిపెల్లి రవి, టి రఘువీర్ లు, ముత్యాల తిరుపతి రెడ్డి కామెంటేటర్ గా న్యాయ వాదులను అలరించారు. గెలిచిన టీమ్ లకు ఈనెల 26 న జిల్లా ప్రధాన మూర్తి బి ప్రతిమ బహుమతులు అందజేస్తారు.



## ప్రెస్ ,అండ్ పోలీస్ , ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**తెలంగాణవీణ జనవరి 19 ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆదివారం ప్రెస్ ,అండ్ పోలీస్ , ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడడం జరిగింది. ఈ మ్యాచ్ లో ప్రెస్ టీం జట్టు విజయం సాధించింది.ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు.ప్రెస్, పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడడం జరిగింది అని అన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**తెలంగాణవీణ వలిగొండ మండలం జనవరి 19**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ఎలె చంద్రశేఖర్ ఇటీవల బీజేపీ కార్యకర్త భార్య రాపోలు రమ్య మృతి చెందగా వారి కుటుంబానికి పరామర్శించి, పదివేల రూపాయలు ఆదివారం రోజు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోళ్ళ సుదర్శన్, మండల నాయకులు బచ్చ శ్రీనివాస్, రేగురి అమరేందర్, బుంగమట్ల మహేష్, ఎదురుగట్ల వెంకటేశం, రంజిత్ రెడ్డి, ఆమనగంటి శివకుమార్, బుంగమట్లపెద్ద మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## అర్హులైన పేద ప్రజలకే తెల్ల రేషన్ కార్డు అందించాలి

### ఆర్థికంగా వెనుకబడి దారిద్ర రేఖకు దిగువన నివసించే ప్రజలే తెల్ల రేషన్ కార్డుకు అర్హులు

### ప్రభుత్వ అధికారులు ప్రజలందరికీ అవగాహన కల్పించి తెల్ల రేషన్ కార్డులను జారీ చేయాలి

### ఆలేరు మండల బీజేవైఎం మాజీ అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్ గౌడ్

**తెలంగాణవీణ ఆలేరు మండలం జనవరి 19**



తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రజలకు మాత్రమే తెల్ల రేషన్ కార్డులు జారీ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఆలేరు మండల బీజేవైఎం మాజీ అధ్యక్షులు మిట్ట పల్లి సతీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించినట్లుగా ప్రతి పేద వాడిని గుర్తించి అర్హులైన పేద ప్రజలకే రేషన్ కార్డులు జారీ చేయాలని కోరుతూ నియమ నిబంధనలు పాటించాలన్నారు. నెలకి ఒక లక్ష రూపాయల ఆదాయం, సొంత బంగ్లా, ఆర్థికంగా బలమైన వారు తెల్ల రేషన్ కార్డుకు మాత్రమే అనర్హులు. కావున ఆర్థికంగా వెనుకబడిన వారికే మాత్రమే తెల్ల రేషన్ కార్డులు అందించినప్పుడే మన దేశం సమాజం సరైన దారిలో వెళ్తుందని అనరులైన వారికి తెల్ల రేషన్ కార్డులు పొందడం వల్ల ఆర్థికంగా సాయం అందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అందించే రేషన్ కార్డుల ద్వారా బియ్యం ప్రతి పేదవాడికి అందినప్పుడే నిజమైన సంక్షేమ పథకం అని అసలు తెల్ల రేషన్ కార్డు అరువులు ఎవరో ప్రభుత్వ అధికారులు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం కొత్తగా తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని ప్రజలంతా ఒక్కసారిగా అప్లై చేసిరెడీగా ఉన్నారు. కానీ ఎవరైతే ఆర్థికంగా వెనుకబడి దారిద్రపు రేఖ కింద కొవకు చెందినవారైతే నే రేషన్ కార్డు అర్హులు ఒక ఇంట్లో ఒక వ్యక్తి రెండు లక్షల రూపాయల వార్షిక ఆదాయాన్ని మించకుండా ఉన్నవారే తెల్ల రేషన్ కార్డుకు అర్హులని కొత్త తెల్ల రేషన్ కార్డు మంజూరు చేసే ముందు సరైన పద్ధతిలో ఎంక్వయిరీ చేసిన తర్వాతనే తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

# అమీన్పూర్ సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- కోటి రూపాయల తో నిర్మించిన పంచతత్వ పార్కు ప్రారంభం..
- బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**పటాన్చెరు / జనవరి 19/ తెలంగాణవీణ :**

అమీన్పూర్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు సాయి అంబికా కాలనీలో కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన పంచతత్వ పార్కును స్థానిక మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగంగారెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం 16వ వార్డు పరిధిలోని నర్రెగూడెం ఇండస్ వ్యాలీ కాలనీలో 45 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా విస్తరిస్తున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళనాలతో బలపడుతున్న అనుబంధాలు

- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జనవరి-19తెలంగాణవీణ**

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలతో అనుబంధాలు మరింత బలపడతాయని పరిచయాలు పెరుగుతాయని తద్వారా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు

సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పంతొమ్మిది వందల ఎనభై ఒకటి పంతొమ్మిది వందల ఎనభై రెండు బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండలంలోని బొంతగుంటపల్లి లోని విజయ ఏసి గార్డెన్ లో నిర్వహించారు. ఇదే బ్యాచ్ కు చెందిన, ఇట్టి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం సంతోషంగా ఆనందంగా ఉందని ఇంత మందిని కలుసుకోవడం ఒక మధుర అనుభూతి అంటూ ఆయన అన్నారు. తాను కూడా ఇదే మిత్ర బృందానికి చెందిన వాడిని కావడం, తన పదవ తరగతి పూర్వ మిత్రులతో ఉన్న అనుబంధాన్ని, గతంలో చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు, సుదుర ప్రాంతాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకోవడం వారి తీపి జ్ఞాపకాలను గతంలో పంచుకున్న ప్రేమలు ఆప్యాయతలను మరోసారి గుర్తు చేసుకున్నారు. ఇంతమందిని ఒకే చోటకు చేర్చడంలో కీలక పాత్ర పోషించిన ఆహ్వాన కమిటీ ప్రతినిధులు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి ,రాజమల్లు, పారుపల్లి వెంకట ఉమాపతి, వాసుదేవ రెడ్డి, అమిరి శెట్టి తిరుపతి, సి తిరుపతి, బిరుదు సంజీవ్ తదితరులను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ సమావేశానికి తమకు విద్యా చదువులు నేర్పించిన గురువులను ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. ఆహ్వాన కమిటీ ప్రతినిధులను హాజరైన సభ్యులను మెమెంటోలు శాలువాలతో సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సమత కృష్ణ తదితరులు పాటు ఆహ్వాన కమిటీ ప్రతినిధులు అమీరి శెట్టి మధుమతి శ్రీదేవి రాధాకృష్ణారెడ్డి, రమేష్ రెడ్డి, నర్సింగరావు సాదుల సుగుణాకర్ , నల్ల రవీందర్ ఆది హరి, పూసాల మనోహర్ కొలిపాక సురేందర్ తదితరులు పాల్గొన్నారు..





# అధికారులు సర్వేను పకడ్బందిగా చేయాలి

- లక్ష్మింపూర్ గ్రామ శివారు చెంచులపల్లిలో ఎమ్మెల్యే గండ్ర ఆకస్మిక తనిఖీ..
- నోడల్ అధికారి మండలంలో అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.

**చిట్యాల జనవరి 19 తెలంగాణవీణ న్యూస్**

ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నాలుగు కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మధ్యాహ్నం చిట్యాల మండలం లక్ష్మింపూర్ తండా గ్రామ శివారులోని చెంచులపల్లిలో జరుగుతున్న నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికకు సంబందించి ఫీల్డ్ వెరిఫికేషన్ ను ఎమ్మెల్యే ఆకస్మికంగా పరిశీలన చేశారు. వారు మాట్లాడుతూ నాలుగు పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరే విధంగా నిజమైన అర్హులను ఎంపిక చేయాలని ఎంపీడీవో కి ఎమ్మార్వో కి సూచించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి, గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ఫీల్డ్ విజిట్ ను పరిశీలించి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా, లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న నాలుగు పథకాలల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, క్షేత్రస్థాయిలో గ్రామాలల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని వివరాలను సేకరించాలని అక్కడున్న అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అధికారుల పని తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు ఎమ్మెల్యే చెంచుపల్లి లో ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో నోడల్ అధికారి మండలంలో అందుబాటులో లేకపోకపోవడంతో అతనిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరి అధికారులపై పై అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల అధ్యక్షుడు గుట్ల తిరుపతి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకెళ్లాలి

**తెలంగాణవీణ ఆలేరు మండలం జనవరి 19**

విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆర్మీ అధికారులు దీపక్, సంతోష్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆలేరు,పోచన్నపేట మరియు దేవరుప్పల ఉన్నత పాఠశాలల కాడెట్లకు పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఆర్మీ వింగ్ కి సంబంధించిన ఎన్ సి సి 'ఏ' సర్టిఫికెట్ పరీక్ష లనునిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ క్రమ శిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బాట అవుతుందని అన్నారు. ఎన్ సి సి క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు .దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగు తుందని అన్నారు. దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని అన్నారు. రెండు సంవత్సరాల శిక్షణ అనం తరం నిర్వహిస్తున్న ఈ పరీక్షకు సంబంధించి కాడెట్లను, వారి వివరాలను పరీక్షించిన అనంతరం విద్యార్థులకు శారీరక, రాత పరీక్షలో పరీక్షలు నిర్వహించారు. ఈ సైనిక విభాగానికి సంబంధించిడ్రిల్, పరేడ్, వెఫన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్ తదితర అంశాలలో రాత పరీక్ష నిర్వహించారు. శారీరక విభాగంలో 97 మంది విద్యార్థులకు వారి వారి వ్యక్తిగత సామర్థ్యాన్ని పరీక్షించారు. 46 మంది బాలికలు 51 మంది బాలురు ఈ పరీక్షలలో పాల్గొన్నారు. ఈ పరీక్షలు స్థానిక ఎన్సిసి అధికారులు, ప్రైసైడింగ్ అధికారి దూడల వెంకటేష్, ఫస్ట్ ఆఫీసర్ బాలారెడ్డి,థర్డ్ ఆఫీసర్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్ సి సి బెటాలియన్, వరంగల్ అధికారులు, సీనియర్ కాడెట్లు అఖిల, వినీల్, శివకార్తీక్, వినయ్, మనోజ్, కిరణ కుమార్, శ్రీశాంత్, భారత్ తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టరేట్ ఎదుట నేడు జరిగే గీత కార్మికుల ధర్నా జయప్రదం చేయాలి

**తెలంగాణవీణ ఆలేరు మండలం జనవరి 19**

తెలంగాణ రాష్ట్రంలోని కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నేడు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గీతా కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా గీతా కార్మికుడికి ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియా 2 కోట్ల 67 రూపాయలు బాధిత కుటుంబాలకు అందజేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికుల అందరికీ సేఫ్టీ మోకులు, పెన్షన్లు 4000, ప్రతి గీత కార్మికునికి మోటార్ సైకిల్ అందించాలని వారు డిమాండ్ చేశారు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నేడు కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన కలెక్టరేట్ ఎదుట ధర్నా కు అధిక సంఖ్యలో గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య నాయకులు నల్ల మాస తులసయ్య, బొమ్మ కంటి బాలరాజు, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, సూతగాని రాజయ్య, భీమ గాని నరసింహ, బొమ్మ కంటి అంజయ్య మొరిగాడి భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాల సర్వే పకడిపందిగా నిర్వహించాలి

సర్వే అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**చిట్యాల జనవరి 19 తెలంగాణవీణ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో భాగంగా చిట్యాల మండలంలోని లక్ష్మీపూర్ తండా మరియు తిరుమలాపూర్ గ్రామాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించి క్షేత్రస్థాయిలో సర్వే పకడ్బందీగా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చెయ్యాలని అధికారులకు సూచించారు ఇట్టి కార్యక్రమంలో మండల తహశీల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు ఏఈఓ రమణ కుమార్ పంచాయితీ సెక్రటర్లు మరియు సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మనస్థాపంతో యువతి ఆత్మహత్య

**చిట్యాల జనవరి 19 తెలంగాణవీణ న్యూస్**

చిట్యాల మండల కేంద్రానికి చెందిన బుర్ర శ్రీధర్ గౌడ్ ఏకైక కుమార్తె బుర్ర నవ్య వాళ్ళ ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది వివరాల్లోకి వెళ్తే గత 7 నెల క్రితం బుర్ర శ్రీధర్ గౌడ్ తల్లి చనిపోయిన సందర్భంలో చిట్యాల మండల కేంద్రంలోని చల్లగారిగ గ్రామానికి చెందిన సిద్దు అనే యువకుడు గతంలో ప్రేమ పేరుతో తన కూతురైన నవ్య ని వేధించి అట్టి ఫోటోలని సోషల్ మీడియాలో పంచుకోగా అట్టి వ్యక్తి గురించి గతంలో కూడా చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినారు, మళ్లీ అదే వ్యక్తి అలాగే ప్రవర్తించడంతో అట్టి విషయాలను మనసులో పెట్టుకొని తను పరువు పోతుందని శనివారం ఉదయాన అందాచా 4:40 గంటలకి అప్పటికే గడ్డి మందు తాగి పక్కన వాంతి చేసుకుని ఆ బాధను భరించలేక మా ఇంట్లో ఉన్న ఇనుప రేకులకి ఉరి వేసుకుని వేసుకుందని దాని పక్కన వాంతి చేసుకున్న ఆనవాలు చూసి తండ్రి బుర్ర శ్రీధర్ చిట్యాల పోలీస్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ జి శ్రవణ్ కుమార్ తెలిపారు

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రద్యర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# క్రీడలు స్నేహాభావాల్ని పెంపొందింపజెస్తాయి

## – సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వరావు

**మెట్ పల్లి తెలంగాణవీణ(జనవరి19)**

క్రీడలు స్నేహాభావాల్ని పెంపొందింపజెస్తాయని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వరావు అన్నారు. ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ పోటీల్ని నిర్వహించారు. క్రికెట్ పోటీలను సీనియర్ సివిల్ జడ్జ్,డి నాగేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జ్ అరుణ్ కుమార్ క్రికెట్ పోటీలను ప్రారంభించినారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ న్యాయవాదులు న్యాయమూర్తులు క్రీడలు ఆడటం పట్ల మానసికంగా ఉత్సాహంగా కొనసాగుతారని,గెలుపు ఓటములు స్పోర్ట్స్ స్పిరిట్ గా తీసుకొని క్రీడాకారులు ఆడాలని కోరారు. న్యాయవాదులు ప్రాక్టీస్ లో బిజీగా ఉండటం వల్ల క్రీడలు ఆడటంతో మానసికంగా ఉల్లాసంగా ఉంటారని తెలిపారు.బార్ ప్రెసిడెంట్ న్యాయమూర్తుల జట్ల మధ్య పోటీ జరుగగా ఫైనల్ మ్యాచ్ లో బార్ ప్రెసిడెంట్ జట్టు విజయం సాధించింది.ఈ పోటిల్లో జూనియర్ సివిల్ జడ్జ్ నారం అరుణ్ కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్,ఓజ్జల శ్రీనివాస్,సిహెచ్ ఆనంద్ గౌడ్, వెంకట నరసయ్య, వద్దేపల్లి శ్రీనివాస్,పసునూరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,తుల రాజేందర్, శంకర్ రెడ్డి, జేడి సుధాకర్ తేలు ప్రతాప్,మహేష్ గంగాధర్, రాజశేఖర్, పురుషోత్తం,శంకర్ లతోపాటు బార్ అసోసియేషన్ క్రీడాకారులు సభ్యులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి

**తెలంగాణవీణ వలిగొండ మండలం జనవరి 19**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మార్కెట్ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకరణోత్సవ కార్యక్రమం ఏర్పాటుకు ఆదివారం స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చుతుంటే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్లలో పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇండ్లు ఇవ్వని భరోసా నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదని మండిపడ్డారు. ఈనెల 21వ తేదీన మార్కెట్ నూతన పాలక మండలి పదవి ప్రమాణస్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు రైతులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మత్స్యగిరి ఆలయ చైర్మన్ నరేష్ రెడ్డి మండల, అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ,మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు ,తుమ్మల యుగంధర్ రెడ్డి ,భీమా నాయక్ ,సిల్క్ సుబ్బయ్య ,కంకల కిష్టయ్య, ఘర్ష రవి , బత్తిని సహదేవ్ గౌడ్, కొండూరు భాస్కర్ గౌడ్ , ఐటి పాముల రవీంద్ర,బత్తిని పాండ, చిలుకూరి సత్తిరెడ్డి, బద్దం సంజీవరెడ్డి, గుండు దానయ్య, కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఆగి ఉన్న బైకును ఢీ కొట్టిన కారు

**నార్సింగి తెలంగాణవీణ**

**జనవరి 19**



నార్సింగి రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న బైకును వెనుక నుంచి అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా మరొక యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన నార్సింగి మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ వద్ద ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపేట మండలం బొచ్చు రాజు పల్లి కి చెందిన సురేష్ 24 నార్సింగ్ మండలం జప్తి సునూర్ చెందిన ప్రసాద్ బైక్ పై చేగుంట వైపు వెళ్తున్నారు వడ్డెర కాలనీ ఎదురుగా రోడ్డు ప్రక్కన కొద్దిసేపు ఆగారు ఆగి ఉన్న బైకును వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొట్టడంతో సురేష్ క్రిందపడి మృతి చెందగా ప్రసాద్ తీవ్ర గాయాలయ్యాడు నార్సింగి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సురేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు రామాయంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణవీణ ఆలేరు మండలం జనవరి 19**

యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు 1989-90 సంవత్సరం బ్యాచ్ పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఇమిడి నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది.ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు.35 ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నాము.చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు.తమకు విద్యను బోధించిన సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.నాటి గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు.మాకు విద్యను నేర్పిన గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# యాదవులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి


## గోగు వెంకటేశ్వర్లు యాదవ్

## యాదవ విద్యావంతుల వేదిక మండల అధ్యక్షుడు

**తెలంగాణవీణ రామన్నపేట మండలం జనవరి 19**

ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన భవన్లో యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్రస్థాయి అవగాహన తరగతులకు విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ మరియు జిల్లా అధ్యక్షుడు కొత్త పల్లి ఆనంద్ పిలుపుమేరకు రామన్నపేట విద్యావంతుల వేదిక మండల అధ్యక్షుడు గోగు వెంకటేశ్వర్లు హాజరు కావడం జరిగింది .ఈ యొక్క అవగాహన తరగతులలో తీసుకున్న శిక్షణ అనుభవాలు సూచనలు రామన్నపేట మండలంలో ఉన్న యాదవులకు తమ శక్తి మేరకు రాజకీయ, ఆర్థిక, సామాజిక పరంగా చేతన్య పరుస్తానని తెలియజేయడం జరిగింది .





# ప్రతి ఒక్కరు హెల్మెట్ పెట్టుకోవాలి

**తెలంగాణవీణ జనవరి 19 ఇల్లంతకుంట**

రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఆదివారం ఇల్లంతకుంట పోలీస్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని అన్నారు. అతి వేగంగా, మద్యం సేవించి వాహనం నడపకూడదని,మైనర్లకు బైకులు ఇవ్వకూడదు అని అన్నారు.




# టంగుటూరు లో లయన్స్ క్లబ్ మరియు సూర్య క్లబ్ సంయుక్తంలో ఉచిత హెల్త్ క్యాంపు

**తెలంగాణవీణ ఆలేరు మండలం జనవరి 19**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో ఆదివారం ప్రముఖ వ్యాపార వేత్త,పద్మశాలి గ్రామశాఖ అధ్యక్షులు ఎలగందుల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ జనగామ,కింగ్స్ లయన్స్ క్లబ్ జనగామ సూర్య సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.టంగుటూరు గ్రామ ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం న్యూరో,జనరల్,స్కిన్,యురాలజిస్ట్,గైనకాలజిస్ట్, పిల్లల కు సంబంధించిన వైద్య బృందం వారు.పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన సలహాలను సూచనలను అందజేశారు.ఉచితంగా బీ.పీ మరియు షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.ఈ సంధర్భంగా మాజీ ఎం.పీ.టి.సి జూకంటి అనురాధ అనిల్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించి మందులు అందించినందుకు లయన్స్ క్లబ్ జనగామ,కింగ్స్ లయన్స్ క్లబ్ జనగామ సూర్య వారికి మరియు పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షులు ఎలగందుల లక్ష్మి నారాయణ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.మున్ముందు ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో స్కిన్ స్పెషలిస్టు విజ్ఞశ్రీ, యూరాలజిస్ట్ నిషాంతు, గైనకాలజిస్ట్ ప్రీతి దయాల్, నేత్ర వైద్యులు సృజన్ కుమార్, శివ, పిల్లల వైద్య నిపుణులు కనకరాజు, సంతోషిని, గైనకాలజిస్ట్ స్వప్న మూర్తి, పిల్లల వైద్య నిపుణులు లింగమూర్తి, డాక్టర్ సత్యం, పూర్ణచంద్రరావు, ఆర్థోపెడిక్స్ బాలాజీ, న్యూరో ఫిజీషియన్ రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు






# ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖల నియామకం

**తెలంగాణవీణ రామన్నపేట మండలం జనవరి 19**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని నిదానపల్లి, లక్ష్మాపురం, శోభనాద్రిపురం గ్రామాలలో ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి ఆధ్వర్యంలో కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మేడి శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు నల్ల స్వామి హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ను గ్రామ గ్రామాన బలోపేతం చేయడంలో భాగంగా గ్రామ కమిటీలు నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నిదానపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా వర్కల శ్రీనివాస్ మాదిగ, లక్ష్మాపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా చిత్రకంటి స్వామి మాదిగ, శోభనాద్రిపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎర్ర రాజకుమార్ మాదిగ లను నియమిస్తూ నియామక పత్రం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి మాదిగ అందజేశారు.



# అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుంది.

## రేషన్ కార్డు దరఖాస్తులు గ్రామ సభల్లోనూ తీసుకోవడం జరుగుతుంది

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**తెలంగాణవీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 19**

యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని,రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ హనుమంత రావు,ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేయడం జరుగుతుందని రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.గ్రామ సభల్లో, వార్డుల్లో,ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు.ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కోసం చేసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు.గతంలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు.ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తుసమర్పించకపోయినా నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు.దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.

## ధనుష్‌తో ఆ సినిమా నేను తీయలేదు - గౌతమ్ వాసుదేవ్ మీనన్

తమిళ అగ్ర దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ (%+ఖబ్త్రుఎ ఝంబఎవజ వీవఅశీఅ%) మళ్లీ మెగాఫోన్ పట్టిన విషయం తెలిసిందే. గత కొన్ని సంవత్సరాలుగా మెగాఫోన్ వదిలేసి నటుడిగా రాణిస్తున్న ఈ దర్శకుడు తాజాగా మమ్ముట్టి (%మీఋఎశీశీఎ%)తో 'డొమినిక్ అండ్ లేడీస్ పర్స్'(%ణశీఎఱఅఱష ఖఅస్ ష్త్రవ గ్ఖుఎఱవం%' %ూబతీంవ%) అనే మలయాళ సినిమా తెరకెక్కిస్తున్నాడు. మమ్ముట్టి ఇందులో డొమినిక్ అనే డిటెక్టివ్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం జనవరి 23 ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడటంతో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు గౌతమ్ మీనన్.అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా.. మీడియా గౌతమ్‌ని ధనుష్ మూవీ గురించి ప్రస్తావించగా.. ఆ సినిమా నేను తీయలేదని దాని గురించి అడగకండి అని తెలిపాడు. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో ధనుష్ హీరోగా నటించిన చిత్రం 'ఎనై నోకి పాయుమ్ తోట' (%జుఅఖఱ చీశీఎఱ గ్ఖుఎబఎ ఎష్త్రశ్ఖు%) (తెలుగులో తూటా). యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం 2016లోనే షూటింగ్ కంప్లీట్ చేసుకోగా అనుకొని కారణాల వలన విడుదల కాలేదు. అయితే నిర్మాతలు ఈ చిత్రాన్ని మళ్లీ 2019లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాగా.. డిజాస్టర్ అందుకుంది. ఈ సినిమాను ధనుష్ కూడా డైరెక్ట్ చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. దీంతో ఈ ప్రాజెక్ట్ నుంచి గౌతమ్ తప్పుకున్నట్లు టాక్ నడిచింది.అయితే ఈ సినిమాకు సంబంధించి గౌతమ్ మాట్లాడుతూ.. మీరు ఏ సినిమా గురించి అడుగుతున్నారో నాకు అర్థం కావాట్లేదు. అది నా సినిమా కాదు. ఆ సినిమాను నేను ఎప్పుడో మర్చిపోయాను. అందులో ఒక పాట మాత్రమే గుర్తుంది అంటూ గౌతమ్ చెప్పుకోచ్చాడు. దీంతో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.






## స్కూల్ టీచర్‌పై నాకు క్రష్ ఉండేది

## - మీనాక్షి చౌదరి

నటి మీనాక్షి చౌదరి(%ూఎష్త్రీవం వీవవఖఎంష్త్రఱ జష్త్రుబఎష్త్రుతీఎ%) ఈ మధ్య వరుసగా హిట్లు అందుకుంటుంది. గతేడాది విజయ్ గోట్, లక్కీ భాస్కర్‌తో హిట్లు అందుకున్న ఈ భామ తాజాగా సంక్రాంతికి వస్తున్నాం (%ఝఖఅఎత్ఖుత్ష్త్రఅఎఱ ఝర్ష్త్రబఱఖఎ%) అనే సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేష్(%ఎఱవ్షీశీతీఎ ఎవఅఝ్వంష్త్ర%) కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమాను అనిల్ రావిపూడి(%ూఅఱశ్రీ ఝజఱజూబఎఱ%) దర్శకత్వం వహించారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా మూవీ సక్సెస్‌కి సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహించింది చిత్రయూనిట్.అయితే ఈ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. తనకు స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని చెప్పుకోచ్చింది. మనందరికీ స్కూల్ లేదా కాలేజీ టైంలో క్రష్ ఉంటుందని.. ఇది అబ్బాయిలకే కాదు అమ్మాయిలకు కూడా ఇలా ఉంటుంది. నాకు కూడా నా స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని అతడంటే చాలా ఇష్టమని మీనాక్షి తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## భారీ ప్లాన్‌తో వస్తోన్న విజయ్ కనకమేడల..

### - స్టన్నింగ్‌గా భైరవం టీజర్ అప్‌డేట్ లుక్

ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ భైరవం (%దీష్త్రుఱతీఖుఝఎ%). బెల్లంకొండ శ్రీనివాస్ (%దీవశ్రీశ్రీఖఎఎశీఅఖు ూతీవవఅఱఖుం%), నారా రోహిత్ (%చీఖుతీఖు =శీష్త్రఱష్త్ర%), మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. అదితీశంకర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. భైరవం నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. తాజాగా టీజర్ అప్‌డేట్ పోస్టర్ వదిలారు.భైరవం టీజర్‌ను జనవరి 20న అమీర్‌పేట్‌లోని ఏఏఏ సినిమాస్‌లో లాంచ్ చేయబోతున్నట్టు ప్రకటిస్తూ.. కొత్త లుక్ విడుదల చేశారు. మనోజ్, బెల్లంకొండ, నారా రోహిత్ ఒకే ఫార్మాట్‌లో సీరియస్ లుక్‌లో కనిపిస్తూ టీజర్‌పై అంచనాలు అమాంతం పెంచేస్తున్నారు. ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. ఈ చిత్రంలో మనోజ్ గజపతిగా కనిపించనుండగా.. నారా రోహిత్ వరద పాత్రలో కనిపించబోతున్నాడు.థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న భైరవంలో మంచు మనోజ్, నారా రోహిత్, బెల్లంకొండ పాత్రలు మాస్ అప్పీల్‌తో ఉండబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన లుక్స్, తాజా పోస్టర్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.



## 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకి సీక్వెల్..

విక్టరీ వెంకటేష్(%ఎఱవ్షీశీతీఎ ఎవఅఝ్వంష్త్ర%) కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం (%ఝఖఅఎత్ఖుత్ష్త్రఅఎఱ ఝర్ష్త్రబఱఖఎ%). మీనాక్షి చౌదరి (%వీవవఖఎంష్త్రఱ జష్త్రుబఎష్త్రుతీఎ%), ఐశ్వర్య రాజేష్ (%ూఅంష్త్రుఖుతీఖు =ఖయవంష్త్ర%) హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు.జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. కేవలం 5 రోజుల్లో రూ.160 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇంకో వారంలో రూ.200 క్రాస్ చేసేలా ఉంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా ఇంత ఘన విజయం సాధించిన సందర్భంగా ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ సినిమాకు మేకర్స్ సీక్వెల్‌ను ప్రకటించినట్లు తెలుస్తుంది. అదే పాత్రలతో వేరే కథను దీనికి సీక్వెల్‌గా తెరకెక్కించబోతున్నట్లు దర్శకుడు తెలిపాడు. మళ్లీ సంక్రాంతికి వస్తున్నాం (%మీఖుశ్రీశ్రీఱ ఝఖఅఎత్ఖుత్ష్త్రఅఎఱ ఝర్ష్త్రబఱఖఎ%) అంటూ ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాను కూడా వచ్చే సంక్రాంతికి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తామని వెల్లడించాడు. కాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి క్లారిటీ రావడానికి మరికొన్ని వెయిట్ చేయాల్సి ఉంది.



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written